


**అధ్యక్షులు**
**డీటర్ ఎఫ్. ఉఖ్‌డార్ఫ్ చేత**
ప్రథమ అధ్యక్షత్వములో
రెండవ సలహాదారులు

# స్థిరముగా వెయ్యబడిన లంగరు

కొంతకాలం క్రితం అమెరికా అలస్కా యొక్క అద్భుత తీరము వెంబడి గొప్ప ఓడపై ప్రయాణించే అవకాశము నాకు కలిగింది. నౌకాధిపతి దూరాన ఉన్న ప్రాచీన సముద్రములో ఓడను రాత్రిపూట నిలుపుటకు సిద్ధపరచుచుండగా, అతడు ప్రదేశము మరియు అలల క్రమము, జలాల లోతు, మరియు ప్రమాదకరమైన అడ్డంకులనుండి దూరము వంటి పరిస్థితులను జాగ్రత్తగా పరిశీలించాడు. తృప్తి చెందాక, అతడు లంగరును విడిచిపెట్టాడు ఆవిధంగా ప్రయాణికులు దేవుని సృష్టి యొక్క అద్భుతమైన అందమును ఆశ్చర్యపడే అవకాశమును కలిగిస్తూ ఓడ క్షేమంగా మరియు స్థిరముగా ఉంటుంది.

తీరమువైపు నేను చూచినప్పుడు, స్వల్పమైన గాలి మరియు దాగియున్న ప్రవాహముతో ఓడ దాదాపు తెలియకుండా కొట్టుకొనిపోతుందని నేను గ్రహించసాగాను. అయినప్పటికిని, లంగరు వరుస యొక్క పొడుగు మరియు లంగరు యొక్క బలము చేత ఏర్పరచబడిన నిర్దిష్ట వృత్తంలో ఓడ స్థిరముగా మరియు నిలకడగా నిలిచియున్నది.

తుఫాను వస్తే మాత్రమే క్రిందికి దించుటకు సిద్ధపడి నౌకాధిపతి లంగరును ఓడలో దాచియుంచలేదు. లేదు, అతడు ముందు జాగ్రత్త చర్యగా ఓడను లంగరు వేసాడు మరియు భద్రతలేని జలాలలోనికి కదులుట నుండి లేక ప్రయాణికులు మరియు సిబ్బంది సురక్షితంగా భావించుచుండగా నెమ్మదిగా లోపలికి కొట్టుకొనిపోకుండా ఓడను కాపాడాడు.

ఈ దృశ్యమును నేను ధ్యానించినప్పుడు, ఒక విమానమునకు నేను ఎన్నడూ పైలట్‌గా లేకుంటే, ఇది ఉపమానమునకు ఒక అవకాశము కాదా అని నాకనిపించింది.

**మనకు లంగరులు ఎందుకు అవసరము**

లంగరు యొక్క ఉద్దేశము కోరుకున్న స్థానము వద్ద ఓడను క్షేమముగా, భద్రముగా ఉంచుట లేక ప్రతికూల వాతావరణ సమయములో ఓడను నియంత్రించుటకు సహాయపడుట. అయినను, ఈ ముఖ్యమైన ఉద్దేశములను నెరవేర్చుటకు, లంగరును కలిగియుండుట మాత్రమే సరిపోదు. లంగరు దృఢమైనది, ఆధారపడదగినదై ఉండాలి మరియు సరియైన సమయములో, స్థలములో సరిగా ఉపయోగించబడాలి.

అదేవిధంగా వ్యక్తులు మరియు కుటుంబాలకు లంగరు అవసరము.

గమ్యమును తప్పించుటకు మరియు రాళ్ళకు వ్యతిరేకంగా మనల్ని త్రోసివేయుటకు మనల్ని బెదిరించుటకు ఒక గొప్ప తుఫానుగా దుర్దశ రావచ్చు. కాని కొన్నిసార్లు గాలులు మృదువుగా మరియు జలములు నెమ్మదిగా- సమస్తము క్షేమంగా కనబడినప్పుడు కూడ మనము అపాయములో ఉన్నాము. వాస్తవమునకు, మనము కొట్టుకొనిపోవుచు మరియు మనము దానిని గమనించనంత అరుదుగా కదలిక నెమ్మదిగా ఉన్నప్పుడు, మనము గొప్ప అపాయములో ఉంటాము.

## సువార్త మన లంగరు

లంగరులు దృఢముగా, బలముగా, మరియు అవసరమైనప్పుడు సిద్ధముగా ఉండుటకు సరిగా నిర్వహించబడవలెను. అదనముగా, అవి వ్యతిరేక శక్తుల బరువును వహించు సామర్ధ్యముగల పునాదికి జతపరచబడవలెను.

అవును, యేసు క్రీస్తు యొక్క సువార్త అటువంటి లంగరు. అది దైవిక ఉద్దేశము కొరకు విశ్వము యొక్క సృష్టికర్త చేత సిద్ధపరచబడింది మరియు ఆయన పిల్లల భద్రత మరియు నడిపింపుకు ఉద్దేశించబడింది.

ఆయన పిల్లలను విమోచించుటకు మరియు ఆయన సన్నిధికి వారిని తిరిగి తెచ్చుటకు దేవుని యొక్క ప్రణాళికతో పాటు అసలు సువార్త అనగా ఏమిటి?

ప్రకృతిలో అన్ని వస్తువులు కొట్టుకొనిపోతాయని ఎరిగి, మనము సువార్త సత్యము యొక్క గట్టి పునాదిపై మన లంగరులను స్థిరముగా ఉంచాలి. అవి గర్వము యొక్క ఇసుకపై తేలికగా వదిలివేయబడరాదు లేక మన నమ్మకముల ఉపరితలమును అరుదుగా తాకబడరాదు.

ఈ నెల సంఘము యొక్క సర్వసభ్య సమావేశములో దేవుని యొక్క సేవకులనుండి విను అవకాశమును మనము కలిగియున్నాము. వారి మాటలు, లేఖనములు మరియు ఆత్మ యొక్క ప్రేరేపణలతో చేర్చబడి, నిత్య విలువల యొక్క భద్రమైన మరియు దృఢమైన గట్టి పునాదిని ఇచ్చును దానికి మన లంగరులను చేర్చగలము ఆవిధంగా జీవితపు ప్రయాసలు మరియు శ్రమల మధ్య మనము స్థిరముగా మరియు భద్రముగా నిలిచియుండగలము.

ప్రాచీన ప్రవక్త హీలమన్ బోధించారు, “అపవాది అతని బలమైన గాలులను, అవును సుడిగాలి యందు అతని బాణములను ముందుకు పంపునప్పుడు, అవును, అతని సమస్త వడగళ్ళు మరియు అతని బలమైన గాలివాన మీపైన కొట్టునప్పుడు, మనుష్యులు వారు కట్టిన పడిపోని ఆ పునాది ఒక నిశ్చయమైన పునాది, మీరు కట్టబడిన బండను బట్టి, దౌర్భాగ్యపు అగాధము మరియు అంతములేని శ్రమకు మిమ్ములను క్రిందికి లాగుకొని పోవుటను అది మీపైన ఏ శక్తి కలిగియుండకుండునట్లు మీరు మీ పునాదిని కట్టవలయును, అది దేవుని యొక్క కుమారుడు క్రీస్తె, మన విమోచకుని యొక్క బండపైన అయ్యున్నదని జ్ఞాపకముంచుకొనుడి” (హీలమన్ 5:12).

## స్థిరముగా వెయ్యబడిన లంగరు యొక్క విలువ

జీవితము మన లంగరులను పరీక్షించి, కొట్టుకొనుపోవుటకు మనల్ని శోధించే విధానము కలిగియున్నది. అయినప్పటికిని, మన లంగరులు మన విమోచకుని బండపై సరిగా ఉంచబడినప్పుడు, గాలి యొక్క వేగమును, కెరటము యొక్క బలమును, లేక అలల యొక్క ఎత్తును లక్ష్యపెట్టకుండా, అవి నిలిచియుంటాయి.

కావచ్చు, ఒక ఓడ నౌకాశ్రయములో స్థిరముగా నిలిచియుండుటకు ఉద్దేశించబడలేదు కాని లంగరును లేపి, జీవితపు సముద్రములందు ప్రయాణించుటకు ఉద్దేశించబడినవి. కాని అది మరొక కాలమునకు ఉపమానము.

ఇప్పుడు, సువార్త యొక్క లంగరు మరియు మన విమోచకుని యొక్క బండ మనల్ని స్థిరముగా మరియు భద్రముగా ఉంచుతాయని తెలుసుకొనుటలో నేను ఓదార్పును పొందుతున్నాను.

అటువంటి లంగరు మనల్ని అపాయము మరియు దురదృష్టములోనికి కొట్టుకొనిపోవుట నుండి నిలిపివేయును. అది జీవితము యొక్క ఎప్పటికి మారుచున్న సాటిలేని అందములను మరియు అద్భుతమైన దృశ్యమును ఆనందించు మహిమకరమైన అవకాశమును మనకిచ్చును.

జీవితము అందమైనది మరియు జీవించుటకు విలువైనది. గాలి, తుఫాను, మరియు ప్రబలియున్న ప్రవాహాలు కనిపించు లేక కనబడని అపాయములలోనికి కొట్టుకొనిపోవుటకు మనల్ని శోధించును, కాని సువార్త సందేశము మరియు దాని దైవిక శక్తి తిరిగి మన పరలోక తండ్రి యొక్క సురక్షితమైన నౌకాశ్రయమునకు మార్గముపై మనల్ని ఉంచును.

కాబట్టి, ఏప్రిల్ సర్వసభ్య సమావేశము యొక్క ప్రసంగములను వినుట మాత్రమే కాదు కాని మన జీవితాలకు స్థిరముగా ఉంచబడిన లంగరుగా కూడ వాటి సందేశములను అన్వయించుకొందాం.

ఈ ప్రాముఖ్యమైన మరియు ఆవశ్యకమైన ప్రయత్నములో దేవుడు మనల్ని దీవించును గాక.

---

## ఈ సందేశమునుండి బోధనలు

లీహై కుటుంబము వాగ్దాన దేశమునకు ప్రయాణించు సందర్భములో లంగరుల యొక్క ప్రాముఖ్యతను చర్చించుటకు ఆలోచించుము (1 నీఫై 18). 1 నీఫై 18:11–15, నీఫై బంధింపబడినప్పుడు, లియహోనా పనిచేయుట ఆగిపోవును, మరియు ఓడ ఉగ్రమైన తుఫానులచేత కొట్టబడిన సమయమును మీరు ప్రత్యేకించిచూపుము. సువార్తలో భద్రముగా లంగరు

వేయబడనప్పుడు మనము ఎదుర్కొను పర్యవసానములేవి? 1 నీఫై 18:21–22 కూడ మీరు ప్రత్యేకించిచూపవచ్చును మరియు రక్షకుని వైపు తిరుగుట ద్వారా మనము భద్రతను ఎలా కనుగొనగలమో చర్చించుము.

## యువత

### సమావేశము మరియు నేను

**శారా డీక్స్ చేత**

సర్వసభ్య సమావేశ వారము చాలా దీర్ఘమైనది మరియు విసుగు కలిగిస్తుందని నేను అనుకునేదాన్ని, కాని కాలము గడిచేకొలది, నేను దానిని ప్రేమించసాగాను మరియు దానికోసం ఎదురుచూడసాగాను. సర్వసభ్య సమావేశము ఆత్మీయంగా బలపరిచేదిగా ఉండగలదు, కాని సోమవారము సాధారణ జీవితము కొనసాగినప్పుడు, ఈ భావనలు క్షీణించుట సులుభమగును. ఈ క్రింది ఉపాయములలో కొన్ని సమావేశమునుండి సాధ్యమైనంత ఎక్కువ పొందుటను కొనసాగించుటకు నాకు సహాయపడ్డాయి.

ప్రశ్నలను వ్రాయుట ద్వారా సమావేశము కొరకు నన్ను నేను సిద్ధపరచుకొంటాను, మరియు తరువాత నా ప్రశ్నలు జవాబివ్వబడినప్పుడు, నేను వివరణలను వ్రాస్తాను. తరువాత, సమావేశ ప్రసంగాలను మరియు సంగీతమును డౌనులోడు చేసి వాటిని ఎమ్‌పి3 ప్లేయరులో ఉంచుతాను ఆవిధంగా నేను నా అనుదిన క్రమమును కొనసాగించినప్పుడు ఒక ప్రసంగమును లేక కీర్తనను వినగలను. లియహోనా యొక్క సమావేశ సంచికను అధ్యయనము చేయుటను కూడ నేను ఇష్టపడతాను. నా వ్యక్తిగత ప్రతిలో క్రింద వ్యాఖ్యానములను వ్రాస్తాను. తదుపరి సమావేశము వచ్చేసరికి నా మాసపత్రిక సరిగా ఉపయోగించబడి ఉంటుంది. కొన్నిసార్లు నా కుటుంబమంతా కలిసి కుటుంబ గృహ సాయంకాలములో సందేశములను చదువును.

సమావేశమందు మనము అనుభూతిచెందిన ఆత్మను మనతో ఉంచుకొనుట మరియు సందేశములనుండి నేర్చుకొనుటను కొనసాగించుటకు, పని అవసరము, కాని దీనిని చేయుట నాకు గొప్ప దీవెనగా ఉన్నది. సర్వసభ్య సమావేశ సందేశములను అధ్యయనము చేయుట ద్వారా అవసరమైన సమయాలలో అత్యధిక బలమును నడిపింపును నేను పొందాను, మరియు ఈ సందేశములు ప్రేరేపించబడినవని నేను ఎరుగుదును.

***కెనడా, టొరెంటోలో రచయత నివసించుచున్నారు.***

## పిల్లలు

### మీ లంగరును వెయ్యండి

ఏది మీరు సువార్తకు లంగరు వేయబడి ఉంచుతుంది? ఒక ఓడ మరియు ఒక లంగరు యొక్క చిత్రమును గీయుటకు మీరు కోరవచ్చు. మీ లంగరు ప్రక్కన జనుల యొక్క చిత్రములు లేక విషయములేవైనా మీరు అంటించవచ్చు లేక అతికించవచ్చు. గుర్తుంచుకొనుము, యేసు క్రీస్తు, ఆధునిక ప్రవక్తలు, మరియు లేఖనాలు మన జీవితాలకు ఉత్తమమైన లంగరులని అధ్యక్షులు ఉఖ్‌డార్ఫ్ అన్నారు.

© 2014 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులు కలిగియున్నది. భారతదేశము నందు ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/13. అనువాద ఆమోదము: 6/13. Translation of *First Presidency Message, April 2014* యొక్క అనువాదము Telugu. 10864 421.

# యేసు క్రీస్తు యొక్క దైవిక మిషను: రక్షకుడు మరియు విమోచకుడు

విశ్వాసము, కుటుంబము, ఉపశమనము

*ప్రార్థనాపూర్వకంగా ఈ సందేశాన్ని చదువుము, మరియు ఏది పంచుకోవాలో తెలుసుకొనుటకు వెదకుము. రక్షకుని యొక్క జీవితమును మరియు మిషనును గ్రహించుట ఆయన యందు మీ విశ్వాసమును ఎలా వృద్ధి చేయును మరియు దర్శించు బోధన ద్వారా మీరు కావలికాయువారిని దీవించును? అదనపు సమాచారము కొరకు* reliefsociety.lds.org *చూడుము.*

*రక్షకుని యొక్క మిషను దశలను వివరించు దర్శించి బోధించు సందేశముల పరంపరల యొక్క భాగమిది.*

“యేసు క్రీస్తు యొక్క మిక్కిలి ప్రాముఖ్యమైన బిరుదులలో ఒకటి విమోచకుడు,” అని పన్నెండుమంది అపొస్తులుల కోరము యొక్క ఎల్డర్ డి. టాడ్ క్రిస్టాఫర్‌సన్ అన్నారు. విమోచించుట అనగా ఒక బాధ్యతను లేక అప్పును తీర్చుట. విమోచించుట అనగా విడుదల చేయుట లేక మూల్యము చెల్లించుట ద్వారా స్వేచ్ఛగా చేయుట. ...ఈ అర్థాలలో ప్రతిఒక్కటి ఆయన ప్రాయశ్చిత్తఃము యేసు క్రీస్తు చేత నెరవేర్చబడిన గొప్ప విమోచన యొక్క వేర్వేరు కోణాలను సూచించును, అవి, నిఘంటువు యొక్క మాటలలో, ‘పాపి కొరకు చేయబడిన బలిగా పాపము మరియు దాని జరిమానాల నుండి విడిపింపబడుట.”’[1]

ఉపశమన సమాజ అధ్యక్షురాలు లిండా కె. బర్టన్, అన్నారు: “మన పాపములు, మన హృదయవేదనలు మరియు మన స్వంత వ్యక్తిగత జీవితాలలో అన్యాయముగా కనిపించే వాటన్నిటి కొరకు బాధపడుటకు పరలోక తండ్రి . . . తన అద్వితీయ మరియు పరిపూర్ణుడైన కుమారుని పంపెను.

“. . . సంవత్సరాలుగా శ్రమ మరియు విచారము అనుభవించిన ఒక స్త్రీ తన కన్నీళ్ళ గుండా చెప్పింది, ‘నలిగి, చిరిగి, మాసిపోయి, వేధింపబడి, మరియు మచ్చలు పడిన పాత 20 డాలరు నోటువలె నేను ఉన్నాను. కాని . . . నేను ఇంకా పూర్తి 20 డాలర్ల విలువ కలిగియున్నాను.’ ఆమె . . . (దేవుడు) తన కొరకు ప్రాయశ్చిత్తఃము చేయుటకు ఆయన కుమారుని పంపుటకు తగినంత విలువ కలిగియున్నదని ఈ స్త్రీ ఎరుగును. సంఘములో ప్రతీ సహోదరి ఈ స్త్రీ ఎరిగిన దానిని తెలుసుకొనవలెను.”[2]

### *లేఖనముల నుండి*

2 నీఫై 2:6; హీలమన్ 5:11–12; మోషే 1:39

### *మన చరిత్ర నుండి*

యేసు క్రీస్తునందు విశ్వాసమును సాధన చేసి, ఆయన బోధనలను నేర్చుకొని జీవించి, మరియు ఆయన పరిచర్య, అద్భుతములు, మరియు ఘనతను గూర్చి సాక్ష్యమిచ్చిన స్త్రీల వృత్తాంతములను క్రొత్త నిబంధన కలిగియున్నది.

బావి వద్ద స్త్రీతో యేసు చెప్పెను: “నేనిచ్చు నీళ్ళు త్రాగు వాడెప్పుడును దప్పిగొనడు; నేను వానికిచ్చు నీళ్ళు నిత్యజీవమునకై దానిలో ఊరెడు నీటి బుగ్గగా ఉండును.

“ఆ స్త్రీ ఆయనను చూచి—అయ్యా, నేను దప్పిగొనకుండునట్లును, ఆ నీళ్ళు నాకు దయచేయుమని అడుగగా. . . .

“క్రీస్తనబడిన మెస్సీయ వచ్చునని నేనెరుగుదును; . . . ఆయన వచ్చినప్పుడు, మాకు సమస్తమును తెలియజేయును.

“యేసు–నీతో మాట్లాడుచున్న నేనే ఆయనని ఆమెతో చెప్పెను.”

ఆమె “తన కుండ విడిచిపెట్టి ఊరిలోనికి వెళ్ళి ఆయనను గూర్చి సాక్ష్యమిచ్చెను. (యోహాను 4:6–30 చూడుము.)

**వివరణలు**

1. డి. టాడ్ క్రిస్టాఫర్సన్, “Redemption,” *Ensign* or *Liahona*, మే 2013, 109.
2. లిండా కే. బర్టన్, “Is Faith in the Atonement of Jesus Christ Written in Our Hearts?” *Ensign* or *Liahona*, నవం. 2012, 114.

## *నేను ఏమి చేయగలను?*

1. రక్షకుడు మరియు విమోచకుడైన, యేసు క్రీస్తుకు కృతజ్ఞతను మనము ఎలా చూపగలము?
2. మన జీవితాలలో మన రక్షకుని యొక్క ప్రాయశ్చిత్తః త్యాగము యొక్క దీవెనలను మనము ఎలా పాలుపంచుకొనగలము?

© 2014 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులు కలిగియున్నది. భారతదేశము నందు ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/13. అనువాద ఆమోదము: 6/13. Translation of *Visiting Teaching Message, April 2014* యొక్క అనువాదము, Telugu. 10864 421.